నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం - విజయనగరం - శ్రీకాకుళం
బుధవారం
26-3-2025
పేజీలు 8



## అప్పన్న ఆలయంలో శాస్త్రోక్తంగా తిరువీధి



**సింహాచలం, మార్చి 25, మేజర్ న్యూస్**

నమో నారసింహ దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహాలక్ష్మీనృసింహస్వామి వారి దేవస్థానంలో మంగళవారం ఏకాదశి సందర్భంగా ఆలయం లో వేంచేసి ఉన్న మదన గోపాల స్వామి గ్రామ తిరువీధి కి వెయించేశారు. శ్రీ మాన్ స్థానాచార్యులు వారు ప్రధాన అర్చకులు సమక్షం లో ఉత్సవం శాస్త్రోక్తంగా జరిగింది. తిరువీధి లో భాగంగా శ్రీ స్తానాచార్యులు, నాలాయిర అధ్యాపకులు దివ్య ప్రబంధాన్ని గానం చేశారు.

## కూటమి ప్రభుత్వంలో రైతుల గోడు అరణ్యరోదనే
## రైతుల పట్ల ఈ ప్రభుత్వానికి
# చిత్తశుద్ధి లేదు

- గిట్టుబాటు రేటు దక్కక అల్లాడుతున్న చెరకు, అరటి రైతులు
- పటు చోట్ల తోటలను దగ్ధం చేస్తున్న రైతులు
- పంటను చెరకు రైతులు తగలబెట్టుకుంటుంటే ఏం చేస్తున్నారు?
- బీసీ మహిళా మేయర్‌కు అన్యాయం చేస్తున్నారు
- ఎమ్మెల్యేల సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన అభ్యంతరకరం
- ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ

**సూర్య ప్రధాన ప్రతినిధి, విశాఖపట్నం**

రైతుల పట్ల కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. విశాఖపట్నం క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో గిట్టుబాటు ధర లేక రైతులు అల్లాడుతుంటే కూటమి సర్కార్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం కళ్ళు తెరిచి రైతాంగాన్ని తక్షణం ఆదుకోవాలని, లేనిపక్షంగా వైయస్ఆర్‌సీపీ నుంచి రైతు పోరును ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడు ఏర్పడినా రైతులకు కడగండ్లు తప్పడం

(మిగతా 2వ పేజీలో)



## పార్లమెంట్ సాక్షిగా..
# గిరిజన ఎంపీకి అవమానం

- అరకు కాఫీస్టాల్ ప్రారంభోత్సవంలో వివక్ష

**- దీనిపై లోక్‌సభ స్పీకర్‌కు ఫిర్యాదు**

**: అరకు ఎంపీ తనూజారాణి**

(సూర్య ప్రధాన ప్రతినిధి - విశాఖపట్నం )

పార్లమెంట్‌లో అరకు కాఫీస్టాల్ ప్రారంభోత్సవానికి స్థానిక పార్లమెంట్ సభ్యురాలిగా తనపట్ల వివక్ష చూపడం, కనీసం ఆహ్వానం లేకపోవడం అత్యంత బాధాకరమని అరకు ఎంపీ డాక్టర్ తనూజారాణి ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీలో ఎంపీలు పిల్లి సుభాష్‌చంద్రబోస్, గొల్ల బాబూరావులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి దేవాలయం లాంటి పార్లమెంట్‌లోనే అణగారిన, వెనుకబడినవర్గాలకు అవమానం జరగడం దారుణమని అన్నారు. గిరిజన ఎంపీనైనందుకే అవమనించాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమానికి ఆహ్వానించలేదా అని ప్రశ్నించారు. దీనిపై స్పీకర్‌కు ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. ఇంకా ఆమె ఏమన్నారంటే...

అరకు కాఫీకి అంతర్జాతీయ ఖ్యాతి ఉంది. అటువంటి కాఫీస్టాల్‌ను పార్లమెంట్‌లో ప్రారంభించే సందర్భంగా కనీసం అరకు ఎంపీగా ఉన్న నాకు ఆహ్వానం వస్తుందని ఆశించాను. అలాగే కనీసం కాఫీగింజలను పండించే పదిమంది గిరిజన రైతులను ఈ కార్యక్రమానికి పిలిస్తే, అద్భుతమైన ఈ కాఫీ రుచుల వెనుక వారి శ్రమ ప్రపంచానికి




తెలిసేది. అరకుకే ప్రత్యేకమైన గిరిజన థింసా నృత్యాన్ని కూడా ఈ సందర్భంగా ప్రదర్శించి వుంటే జాతీయ స్థాయిలో గిరిజన సంస్కృతికి ఒక పరిచయ వేదికగా మారేది. అరకు అంటే కేవలం కాఫీ మాత్రమే కాదు సహజసిద్ధమైన ఔషదగుణాలు ఉన్న పసుపు, అరుదైన సుగంధద్రవ్యాలు కూడా. ఇవ్వన్నీ పార్లమెంటేరియన్‌లకు పరిచయం

(మిగతా 2వ పేజీలో)

## జిల్లాలో రెండు వేల ఎకరాల్లో నిమ్మగడ్డి పంట సాగుకు
# అనుకూలం

**4,240 హెక్టర్లలో అంతర్ పంటల సాగుకు ప్రణాళికలు**
**రాష్ట్ర ముఖ్యమంత్రికి వివరించిన జిల్లా కలెక్టర్**



**పార్వతీపురం,మార్చి25, మేజర్ న్యూస్ :**

పార్వతీపురం మన్యం జిల్లాలో రెండు వేల ఎకరాల్లో నిమ్మగడ్డి పంట సాగు చేసేందుకు అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ రాష్ట్ర ముఖ్యమంత్రికి వివరించారు.రెండు రోజుల జిల్లా కలెక్టర్ల సమావేశం రాష్ట్ర ముఖ్యమంత్రి

(మిగతా 2వ పేజీలో)



## కూటమి ప్రభుత్వంలో రైతుల గోడు అరణ్యరోదనే

# రైతుల పట్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

(మొదటి పేజీ నుంచి)

లేదన్నారు. కరువు, లేదంటే అతివృష్టి, గిట్టుబాటు ధరలు లేకపోవడం వంటి పరిణామాలను రైతులు చవిచూస్తున్నారు. దీనికి తగట్టుగా మొదటి నుంచి చంద్రబాబుకు వ్యవసాయం అంటే చిన్నచూపు, వ్యవసాయం దండుగ అన్న భావనే ఉందన్నారు. దానికి అద్దం పట్టేలా తాజాగా రాష్ట్రంలో రైతులు ఆందోళనలు చేస్తున్నారని, మిర్చి రైతులు గిట్టుబాటు ధర లేక ధర్నాలు చేస్తున్నారన్నారు. కొనేవారు లేక మిర్చి యార్డుల్లో లక్షల బస్తాల మిర్చీ నిల్వలు పెరుకుపోయాని వివరించారు. ఇటీవల వైయస్ జగన్ గుంటూరు మిర్చి మార్కెట్‌ను సందర్శించి, వారికి అండగా నిలిచారన్నారు. వెంటనే సీఎం చంద్రబాబు ఢిల్లీకి వెళ్లి కేంద్రం ద్వారా కొనుగోళ్ళు చేయిస్తానని ప్రకటించారు. ఇప్పటి వరకు ప్రభుత్వం తరపున ఒక్క బస్తా అయినా కొనుగోలు చేశారా అని నిలదీశారు. కూటమి ప్రభుత్వ నిరంకుశత్వ పాలనతో విసిగిపోయిన మిర్చి రైతులు రోడ్ల మీదికి వచ్చి ధర్నాలు చేస్తున్నా ఈ ప్రభుత్వానికి కనిపించడం లేదు. రాయలసీమలో ఈదురుగాలులతో అరటిపంట దెబ్బతిన్నది. పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకుందుకు ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. కరోనా సమయంలోనూ అరటి పంటకు గిట్టుబాటు ధర లేదన్నారు. కరోనా సమయంలోనూ అరటి పంటకు రేటు లేకపోతే అప్పటి సీఎం వైయస్ జగన్ ప్రభుత్వం తరుపున అరటిని పశ్చిమ బెంగాల్, మహారాష్ట్రలకు పంపి మార్కెట్ కల్పించారని వివరించారు. నేడు ముఖ్యమంత్రి చంద్రబాబుకు మాత్రం అరటి రైతుల గోడు కనిపించడం లేదని విమర్శించారు. ఉత్తరాంధ్రలో చెరకు రైతులు రేటు లేక చివరికి తమ పంటను తామే తగలబెట్టుకుంటుంటే, కూటమి ప్రభుత్వం నిద్రపోతోందని దుయ్యబట్టారు. రైతు కన్నీరు, కష్టాలను పట్టించుకునే తీరిక కూటమి ప్రభుత్వానికి లేదన్నారు. ఉత్తరాంధ్రలోని చోడవరం షుగర్ ఫ్యాక్టరీ ఇప్పటికే 89,000 టన్నులు చెరకు క్రష్ చేసినా ఒక్క రూపాయి కూడా రైతులకు చెల్లింపులు చేయలేదన్నారు. పాత బకాయిలు కూడా అలాగే ఉన్నాయి. రైతులకు కోట్లాధి రూపాయల బకాయిలు పడిందన్నారు. చెరకు రైతుల పట్ల తక్షణం స్పందించాల్సిన ప్రభుత్వం పట్టనట్లు వ్యవహరిస్తోంది. అలాగే టమాట, పొగాకు రైతులు కూడా రేటు లేక నష్టపోతున్నారు. వైయస్ఆర్‌సీపీ హయాంలో రూ.మూడు వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేశాం. మార్కెట్ ఇంట్రవెన్షన్‌తో మద్దతు ధరకు కొనుగోళ్ళు చేశాం. ప్రకృతి వైఫరీత్యాల సమయంలో రైతులకు అండగా నిలబడ్డాం. ఇటువంటి ఏ ఒక్క చర్య కూడా కూటమి ప్రభుత్వం నుంచి కనిపిచడం లేదు. విశాఖ నగర మేయర్‌గా కొనసాగుతున్న యాదవ సమాజికవర్గానికి చెందిన మహిళను పదవి నుంచి తొలగించాలని తెలుగుదేశం ప్రయత్నిస్తోందని ఎమ్మెల్సీ బొత్స సత్యన్నారాయణ ఆరోపించారు. విశాఖనగరానికి ఒక బీసీ యాదవ మహిళ ప్రాతినిధ్యం వహించడం వారికి ఇష్టం లేదన్నారు. కూటమి ప్రభుత్వం బలహీనవర్గాలకు చెందిన మహిళ పట్ల ఎలా వ్యవహరిస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేల సాంస్కృతిక కార్యక్రమాల్లో కూటమి నేతలు ప్రదర్శించిన ప్రదర్శనలతో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులు పైశాచిక ఆనందాన్ని పొందారన్నారు. ఒకరిని కించపరిచేలా వ్యవహరించడం అభ్యంతరకరమన్నారు. రాజకీయాల్లో గౌరవం ఇచ్చి పుచ్చుకోవాలని. అన్ని సందర్భాలు ఒకేలా ఉండవన్నారు. ఈ రకమైన సంస్కృతిని ప్రోత్సహించకూడదు. అక్కడే ఉన్న పెద్దలు వీటిపై అభ్యంతరం వ్యక్తం చేస్తే వారి హుందాతనం అందరికీ తెలిసేదన్నారు. సమావేశంలో మాజీ మంత్రివర్యులు, జిల్లా పార్టీ అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్, మాజీ శాసనసభ్యులు తైనాల విజయకుమార్ పాల్గొన్నారు.

## వేడుకగా నూకంబిక ఉత్సవం ఊరేగింపు.

**పురవీధుల్లో 12 అడుగుల నూకంబిక అమ్మవారి ఉత్సవ విగ్రహం.**
**భారీ అన్న సమారాధను ప్రారంభించిన జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ భీమరశెట్టి రాంకీ.**



అనకాపల్లి, మార్చి 25, మేజర్ న్యూస్: స్థానిక శ్రీ నూకంబిక అమ్మవారి దేవస్థానం సహకారంతో శ్రీ నూకంబిక అమ్మవారి మాల ధారాల సంఘం వ్యవస్థాపకులు పొలిమేర శ్రీను ఆధ్వర్యంలో కొత్త అమావాస్య జాతర సందర్భంగా మంగళవారం ఆలయ ఆవరణంలో 5000 మందికి భారీ అన్న సమారాధను జనసేన పార్టీ అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ భీమర శెట్టి రాంకీ ప్రారంభించారు. మాజీ మంత్రి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ 12 అడుగుల శ్రీ నూకంబిక అమ్మవారి నూతన ఉత్సవ మూర్తి విగ్రహ అవిష్కరణ చేసి ఊరేగింపులు ప్రారంభించారు. మాల ధరించిన భక్తులు అమ్మవారి ఘటాలు, శోలాలు, ప్రభల అమ్మవారి డాన్సులు, పులి వేషాలు, దాండియా డాన్స్, తంబోలా డ్రమ్స్, పోట్టి పోతురాజుల వర్షాలు, పలు సంస్కృత కార్యక్రమాలు, అమ్మవారు అలంకరణలతో నృత్యాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అమ్మవారి నామస్మరంతో ఊరేగింపు ఘనంగా జరిగింది. దేవస్థానం చైర్మన్ పీల నాగ శ్రీను, ఆలయ సహాయ కమిషనర్, పండగ ప్రత్యేక అధికారి కె శోభారాణి, ఆలయ ఈవో వెంపల రాంబాబు, ఆలయ మాజీ చైర్మన్ బిఎస్ ఎం.కె జోగి నాయుడు, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్, పొలిమేర ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాంద్రేగుల రాజారావు, మజ్జి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి, ఎర్రవరపు లక్ష్మి, కూటమి పార్టీ నాయకులు, మాలధారణ భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ సాక్షిగా.. గిరిజన ఎంపీకి అవమానం

(మొదటి పేజీ నుంచి

చేసే సందర్భంగా ఆ కాఫీస్టాల్ ప్రారంభోత్సవం ఉండేది. కానీ దీనికి భిన్నంగా కేవలం ఎంపిక చేసుకున్న వారితోనే ఈ స్టాల్‌ను ప్రారంభించారు. కావాలనే స్థానిక ఎంపీగా ఉన్న నాకు ఆహ్వానం లేకుండా చేశారు. దీనిపై స్పీకర్‌కు ఫిర్యాదు చేస్తున్నాము. అలాగే ప్రధానమంత్రికి లేఖ రాస్తున్నాము. ఈ వివక్షపై పార్లమెంట్ నుంచి సమాధానం వస్తుందని ఆశిస్తున్నాను.

**రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబూరావు మాట్లాడుతూ..**

పార్లమెంట్‌లో అరకు కాఫీస్టాల్ ప్రారంభోత్సవంకు ఏపీ నుంచి రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి సంధ్యారాణి, ఏపీకి చెందిన కొందరు ఎంపీలను ఆహ్వానించారు. స్టాల్ ప్రారంభించిన తరువాత స్పీకర్ సహా ఎంపీలు కాఫీని సేవించి, దాని రుచిని గురించి ప్రశంసించారు. ఈ సందర్బంలో స్థానిక అరకు ఎంపీని ఎందుకు ఆహ్వానించలేదని ఎవరూ ప్రశ్నించకపోవడం దారుణం. గిరిజన మహిళ కావడం వల్లే ఆమెను అవమానించేందుకు ఆహ్వానించలేదా? వైయస్ఆర్‌సీపీ నుంచి గెలవడం వల్లే పిలవలేదా? పార్లమెంట్‌లోనే ఇటువంటి పరిణామాలు బాధాకరం.

## జిల్లాలో రెండు వేల ఎకరాల్లో నిమ్మగడ్డి పంట సాగుకు అనుకూలం

(మొదటి పేజీ నుంచి)

నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన అమరావతిలోని రాష్ట్రసచివాలయంలో మంగళవారం జరిగింది. తొలి రోజు జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ నిమ్మగడ్డి పంట సాగుకు జిల్లా అనుకూలంగా ఉంటుందని తెలిపారు. ఈ ఏడాది వేయి ఎకరాల్లో లెమన్ గ్రాస్ సాగుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు చెప్పారు. వచ్చే ఏడాది నాటికి రెండు వేల ఎకరాల్లో సాగుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఒడిశా రాష్ట్రంలోని రైతులు వేల ఎకరాల్లో లెమన్ గ్రాస్ తో పాటు అంతర్ పంటలను సాగు చేస్తూ అధిక లాభాలను ఆర్జిస్తున్నారని, ఆ దిశగా జిల్లాలోని రైతులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. వేయి ఎకరాల్లో నిమ్మగడ్డితో పాటు 4,240 హెక్టర్లలో అంతర్ పంటలు ( ఇతర పంటలు,) సాగు చేసేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. నిమ్మగడ్డి, ఇతర పంటలను సాగుచేసేకునేలా ప్రోత్సహించేందుకు రైతులను ఎక్స్ పోజర్ విజిట్ కు తీసుకువెళ్లినట్లు కలెక్టర్ ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సాగుతో రైతులకు అధిక ఆదాయం లభించనుందని వివరించారు. గిరిజన ప్రాంతాల్లో అనుకూలమైన ఇంటర్ క్రాప్స్ పై దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్బంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కలెక్టర్ కు సూచించారు.

# వేడుకగా నూకంబిక ఉత్సవం ఊరేగింపు

**పురవీధుల్లో 12 అడుగుల నూకంబిక అమ్మవారి ఉత్సవ విగ్రహం.**
**భారీ అన్న సమారాధను ప్రారంభించిన జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ భీమరశెట్టి రాంకీ.**





అనకాపల్లి, మార్చి 25, మేజర్ న్యూస్: స్థానిక శ్రీ నూకంబిక అమ్మవారి దేవస్థానం సహకారంతో శ్రీ నూకంబిక అమ్మవారి మాల ధారాల సంఘం వ్యవస్థాపకులు పొలిమేర శ్రీను ఆధ్వర్యంలో కొత్త అమావాస్య జాతర సందర్భంగా మంగళవారం ఆలయ ఆవరణంలో 5000 మందికి భారీ అన్న సమారాధను జనసేన పార్టీ అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ భీమర శెట్టి రాంకీ ప్రారంభించారు. మాజీ మంత్రి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ 12 అడుగుల శ్రీ నూకంబిక అమ్మవారి నూతన ఉత్సవ మూర్తి విగ్రహ అవిష్కరణ చేసి ఊరేగింపులు ప్రారంభించారు. మాల ధరించిన భక్తులు అమ్మవారి ఘటాలు, శోలాలు, ప్రభల అమ్మవారి డాన్సులు, పులి వేషాలు, దాండియా డాన్స్, తంబోలా డ్రమ్స్, పోట్టి పోతురాజుల వర్షాలు, పలు సంస్కృత కార్యక్రమాలు, అమ్మవారు అలంకరణలతో నృత్యాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అమ్మవారి నామస్మరంతో ఊరేగింపు ఘనంగా జరిగింది. దేవస్థానం చైర్మన్ పీల నాగ శ్రీను, ఆలయ సహాయ కమిషనర్, పండగ ప్రత్యేక అధికారి కె శోభారాణి, ఆలయ ఈవో వెంపల రాంబాబు, ఆలయ మాజీ చైర్మన్ బిఎస్ ఎం.కె జోగి నాయుడు, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్, పొలిమేర ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాంద్రేగుల రాజారావు, మజ్జి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి, ఎర్రవరపు లక్ష్మి, కూటమి పార్టీ నాయకులు, మాలధారణ భక్తులు, తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా షిరిడి సాయి వార్షికోత్సవ వేడుకలు



**పూసపాటిరేగ,మార్చి 25, మేజర్ న్యూస్ :**

మండలంలోని కుమిలి పంచాయతీ కేంద్రంలో ఉన్న షిరిడి సాయి 19వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. షిరిడి సాయిబాబా కు కాకడ హారతి పవళింపు సేవతో ప్రారంభమైన ఆధ్యాత్మిక కార్యక్రమం స్వామివారికి పంచామృతాలతో కూడిన అభిషేకాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వేలాదిమంది భక్తులు హాజరై పంచామృతాభిషేకాలను నిర్వహించారు.. సాయినాధుని పారాయణంతోపాటు సాయినాధుని కీర్తనలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దల్లి ముత్యాల రెడ్డి సమక్షంలో ఆలయ కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో అన్నదాన మహా కార్యక్రమాన్ని నిర్వహించగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. షిరిడి సాయి కీర్తనలతో కూడిన కోలాట నృత్య ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి.

## త్రైతసిద్ధాంతం తెలుగు కాలమానిని ఆవిష్కరణ



**విజయనగరం టౌన్ , మార్చి25, మేజర్ న్యూస్ :**

ప్రబోధ సేవా సమితి- ఇందూ జ్ఞాన వేదిక విజయనగరం శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ప్రబోధానంద యోగీశ్వరుల దివ్య ఆశీస్సులతో తయారుచేసిన శ్రీ విశ్వావసు నామ సంవత్సర త్రైత సిద్ధాంత కాలమానిని విజయనగరం శాసన సభ్యురాలు పూసపాటి అతిధి విజయ గజపతిరాజు ఆవిష్కరించారు.. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ ఈ తెలుగు కాలమానిని లో ఎంతో ఆధ్యాత్మిక జ్ఞానం ఇమిడ్చి తయారు చేసారు అన్నారు.. ఉగాది పండుగ( యుగాది) కాలంలో ఒక ప్రత్యేక మార్పు తో వస్తూ, ఎంతో గొప్ప ఆధ్యాత్మిక విశిష్టతను తెలియజేస్తుందని తెలిపారు.. ప్రతి ఒక్కరు కూడా ఈ తెలుగు కాలమానిని పొందాలన్నారు.. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు వానపల్లి శంకర్రావు,సభ్యులు నాయుడు, ప్రసాద్, రాజేష్, జగన్నాథం, ఆదినారాయణ, వంశీ, శ్రీను తదితరులు పాల్గొన్నారు

## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల వినియోగం ఆరోగ్యానికి ఎంతో మేలు

## - ఎంపీడీవో ఎస్ రామకృష్ణ

**బాడంగి, మార్చి 25, మేజర్ న్యూస్:**



ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేసినా పంట ఉత్పత్తులను ఆహారంగా తీసుకోవడం వలన ఆరోగ్యానికి ఎంతో మేలని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు మంగళవారం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్ వన్ వై ఈశ్వరరావు ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు విక్రయం కేంద్రం ఏర్పాటుచేసి ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను ఎంపీడీవో మరియు జడ్పిటిసి రామారావు లకు విక్రయించారు వారితో పాటు పలువురు ఉద్యోగులకు ఆకుకూరలు, కాయగూరలు, బెల్లం, తదితర ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు వెలుగు ఏపీఎం రత్న కుమార్ ఐ సి ఆర్ పి లు భవాని కుమారి అన్నపూర్ణ ఇంద్ర వెలుగు మహిళా సభ్యులు పాల్గొన్నారు

## చెత్త నుండి సంపద సృష్టించి గ్రామాలను ఆరోగ్యంగా ఉంచాలి

## -ఎంపీడీవో ఎస్ రామకృష్ణ



**బాడంగి, మార్చి 25, మేజర్ న్యూస్:**

గ్రామాల్లోనా గృహాల్లోనా ఉన్న చెత్తను చెత్త నుండి సంపద సృష్టించే కేంద్రాలకు తరలించి దానిని కంపోస్ట్ ఎరువుగా తయారు చేసి విక్రయించడం ద్వారా పంచాయతీలకు ఆదాయము మరియు గ్రామాలు ఆరోగ్యంగా ఉంటాయని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు మంగళవారం ఆయన ఆధ్వర్యంలో కోటిపల్లి లోకల్ ట్రైనింగ్ సెంటర్ లో రామభద్రపురం మండలం క్లాప్ మిత్రా, షెడ్ మిత్ర,మరియు పంచాయతీ కార్యదర్శులకు రెండు రోజుల శిక్షణా కార్యక్రమం నిర్వహించారు ఆ కేంద్రంలో గత నాలుగు రోజులుగా వివిధ మండలం లోని గ్రామ పంచాయతీలకు చెందిన వారికి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందని దానిలో భాగంగా చెత్త నుండి సంపద సృష్టించే కేంద్రంలో ఏ రకంగా ఎరువును తయారుచేసి విక్రయించే వచ్చు అనేదాని మీద ఆయన వారికి అవగాహన కల్పించారు అలాగే తడి చెత్త పొడి చెత్త ఎలా సేకరించాలి నేర్పించటం వేరు చేసి ఎరువు తయారు చేసే విధానం పై శిక్షణ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు రామభద్రపురం ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు

## భూ రీ సర్వే ను రైతులంతా సద్వినియోగం చేసుకోవాలి




**బాడంగి, మార్చి 25, మేజర్ న్యూస్:**

మండలంలోని వాడద గ్రామంలో మంగళవారం కొత్తగా రీ సర్వే చేయుటకు గ్రామ సభ బొబ్బిలి ఆర్డిఓ రామ్మోహన్ రావు అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ గతంలో నిర్వహించిన భూ రీ సర్వేలో తప్పులు ఉంటే రైతులు ఈ గ్రామ సభ ద్వారా వినతి పత్రాలు ఇచ్చినట్లయితే వాటిని పరిశీలించి పారదర్శకంగా ఉంటే సరి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు దీనిని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు ఈ సందర్భంగా దీనిపై గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు తాసిల్దార్ సుధాకర్ తదితర అధికారులంతా పాల్గొన్నారు

## నేటి నుంచి శ్రీ భద్ర మహంకాళి తీర్థం అన్నసమారాధన



**లక్కవరపుకోట మార్చి 25 , మేజర్ న్యూస్ :**

ఎల్ కోట మండల కేంద్రం లోని బి సి కాలనీ సమీపం లో గల శ్రీ భద్ర మహంకాళి అమ్మవారి 41 వ తీర్థ మహోత్సవము బుద వారం నుంచి శ్రీ గౌరీ సేవా సంగం గవర వీధి వారి ఆద్వర్యములో ప్రతి ఏటా వైభంగా నిర్వహిస్తున్నారు బుధ వారం నుంచి ప్రారంభం అయ్యే ఈ తీర్థానికే అమ్మవారి తోలేలు పూజ గ్రామానికి చెందిన శ్రీనాధుం భాస్కరరావు పద్మజ లు చేయనుండగా తొలిరాజు పూజ అనంతరం భారీ అన్నసమారాధన కార్యక్రమము ఏర్పాటు చేసారు రెండవ రోజు అమ్మవారి ప్రతిమల ఊరేగింపు గవర వీధి నుంచి మేళ తాళాలతో నిర్వహిస్తామని నిర్వహకులు తెలిపారు ఈ సందర్భముగా వివిధ సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు

## పోషణ్ భి పడాయి భి మూడు రోజుల శిక్షణ ప్రారంభం.

### -గరుగుబిల్లి లో ప్రారంభించిన సిడిపిఓ రాజేశ్వరి.



**మెరకముడిదాం మార్చి 25 మేజర్ న్యూస్.**

మెరకముడిదాం మండలం గరుగుబిల్లి శివారు గ్రామంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడి కార్య కర్తలుకు జరుగు " పోషణ్ భి పడాయి భి" మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం చీపురుపల్లి ఐసిడిఎస్ పిఓ రాజేశ్వరి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిడిపిఓ రాజేశ్వరి మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తుందని అన్నారు. ఈ పథకం వలన ఆరేళ్లలోపు పిల్లలకు 85% మెదడు వృద్ధి చెందుతుందని తెలియజేశారు. ఆరేళ్ల లోపు పిల్లలకు సరైన పోషణ విద్యను అందించడం అవసరమని అన్నారు. ముఖ్యంగా పిల్లల్లో సామాజికంగా, నైతికంగా అభివృద్ధి, భావోద్వేగం తగ్గడంతో పాటు , సాంస్కృతిక, మాతృభాష, కమ్యూనికేషన్ వంటి లక్షణాలు అలవడేందుకు ఈ శిక్షణా కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని, అందుకోసమే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సిడిపిఓ రాజేశ్వరి అన్నారు. ఆరేళ్ల లోపు పిల్లలకు పౌష్టికాహారం అందించడం వలన శారీరకంగానూ, మానసికంగాను పిల్లలు దృఢ పడతారని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలను ఫ్రీ స్కూలుగా మార్చడం వల్ల వారికి ప్రారంభ విద్య అలవడుతుందని అన్నారు. శిక్షణ వల్ల ఆరేళ్లలో పిల్లలకు సరైన విద్య ఆరోగ్యం సమకూరుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ మరియు అంగన్వాడీ సూపర్వైజర్స్ గా తాడ్డి. శ్రీదేవి, జె. లక్ష్మి, జె. పైడి మంగమ్మ, యం. నాగమణి తో పాటు గరుగుబిల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణమూర్తి,ఉపాధ్యాయులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ కార్డుకి ఆధార్ నెంబరు అనుసంధానం తప్పనిసరి

**బాడంగి, మార్చి 25, మేజర్ న్యూస్:**



మండలంలో గల అందరు బి.ఎల్.ఓ లతో ఓటర్ల జాబితా నాణ్యత మరియు స్వచ్ఛత, ఓటరు కార్డుకి ఆధార్ నెంబర్ అనుసంధానం తదితర ఎన్నికల విషయాలుపై అవగాహన పెంచే నిమిత్తం మంగళవారం తాసిల్దార్ కార్యాలయంలో శిక్షణ తరగతి నిర్వహించారు ఈ సమావేశంనకు గౌరవ ఎన్నికల నమోదు అధికారి, నంబర్.14, బొబ్బిలి అసెంబ్లీ నియోజకవర్గం ఆర్.డీ.ఓ, రామ్మోహనరావు దీనిలో పాల్గొని మాట్లాడుతూ బిఎల్ఓ లంతా మండలంలోని ప్రతి ఓటర్ కార్డు కి ఆధార్ నెంబర్ పారదర్శకంగా అనుసంధానం సకాలంలో చెయ్యాలని దానిపై ఆయన పలు సూచనలు సలహాలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు తాసిల్దార్ సుధాకర్ బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి జన్మదిన వేడుకలు



**కొత్తవలస మార్చి 25 మేజర్ న్యూస్ :-**
మండల కేంద్రంలో స్థానిక మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు గొరపల్లి రాము అధ్యక్షతన విశాఖ పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు బొబ్బిలి అప్పారావు మాస్టర్ ఆర్థిక సహాయంతో ఎస్.కోట శాసన సభ్యురాలు కోళ్ల లలిత కుమారి పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఉదయం పార్టీ శ్రేణులు అభిమానులు మధ్య ఘనంగా నిర్వహించారు ఈ నేపథ్యంలోనే పార్టీ కార్యాలయం ఉదయం నుండి సందడి వాతావరణం ఏర్పడింది ఈ కార్యక్రమాన్ని తి లకించేందుకు ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి హాజరయ్యారు అనంతరం ఆమెకు నాయకులు కార్యకర్తలు అభిమానులు మండలంలోని పలు గ్రామాలను విచ్చేసిన నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు పుష్ప గుచ్చాలను అందజేసి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "నా పుట్టినరోజు వేడుకలు ఇంత ఘనంగా జరిపించిన మా సోదర సమానులు బొబ్బిలి అప్పారావు మాస్టర్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్న అని అన్నారు. అనంతరం కేకులు కట్ చేసి మిఠాయిలను పెంచారు . నా పుట్టినరోజు నాడు నిరుపేదలకు అన్నదానం వస్త్ర దానం చేయడం చాలా ఆనందంగా వుంది అని అన్నారు.సుమారు 2000 మందికి పైగా భారీ అన్న సమారాధన నిర్వహించారు. వందమందికి పైగా ఒంటరి వృద్ధులకు వస్త్ర దానం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, మాజీ జెడ్పిటిసి కరెడ్ల ఈశ్వరరావు, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి కోళ్ల శ్రీను, చింతలపాలెం సర్పంచ్ మాకేన సీతారామ పాత్రుడు, లాలాము అర్జున్ రావు, విశాఖ పార్లమెంట్ బి.సి సెల్ జాయింట్ సెక్రెటరీ అమరపల్లి శ్రీను, సీనియర్ నాయకుల రత్నాజీ ,ఉమేష్ , తుమికాపల్లి సర్పంచ్ అప్పలరాజు, విశాఖ పార్లమెంట్ బీసీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి కోరుపోలు అప్పారావు, రాష్ట్ర అయ్యారు కార్పొరేషన్ కన్వీనర్ బంగారు రమేష్, విశాఖ పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు లెంక శ్రీను,మాజీ వార్డు సభ్యులు శంకరరావు, శేఖర్, చిన్న, ఉపేంద్ర, నియోజవర్గంలో ఉన్న సర్పంచ్లు ఎంపిటీసీలు వార్డు సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కల్లెంపూడి లో భూ ఆక్రమణ పై పోలీసులకు పిర్యాదు పాల్గొన్న సిపిఎం నాయకులు

**లక్కవరపుకోట మార్చి 25 , మేజర్ న్యూస్ :**



మండలములోని కల్లెంపూడి గ్రామము లో సర్వే నెంబర్ 63 తమ పూర్వికులు నుంచి తమకి చెందిన 20 సెంట్ల్ భూమిని ఇదే గ్రామానికి చెందిన కొందరు ఆక్రమించడమే కాకుండా వారి కుటుంభం సబ్యులైన ఏడువాక నారాయణమ్మ ఏరువాక సత్యవతి ఏడూ వాక రమణమ్మ ల పేరున తప్పుడు రెజిస్ట్రేషన్ చేసి భూమిని కాజేసేందుకు ప్రయత్నిస్తున్నారని భూమి వస్తవ యజమాని కుప్పిలి జగనాదం భార్య కుప్పిలి శ్యామలా కుమారి మంగళ వారం సిపిఎం నాయకులూ గాడి అప్పారావు మద్దిల రమణ గొంప కృష్ణల ఆధ్వర్యములో ఎల్ కోట పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసారు తన భర్త జగన్నాధము మరణించాక ఉద్యోగ రీత్యా ఎస్ కోట తరలి వెళ్ళమని కాలిగా స్థలం ఉందని కాజేయడానికి చూస్తున్నారని ఇలా ఎన్ని కాలీ స్థలాలు ఉంటే ఎన్ని కాజేస్తారని నోటీసులు ఇచ్చినా వారు స్పందించలేదని ఈ రోజు కొల్లెలను పెట్టి స్థలాన్ని శుభ్రం చేయిస్తున్నసందర్భంగా తమ తో గొడవ దిగారని అధికారులు స్పందించి న్యాయం చేయాలనీ ఆమె పోలిసులకు విన్నవించారు

## ఆయుధ డిపో పెట్టి పచ్చని గ్రామాలను కలుషితం చేయొద్దుజి


### -సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అలమండ ఆనందరావు

**బాడంగి, మార్చి 25, మేజర్ న్యూస్:**



బాడంగి కి దగ్గర్లో ఆయుధ డిపో పెట్టి పచ్చని గ్రామాలను కలుషితం చేసి రైతు కుటుంబాలకు అన్యాయం చేయవద్దని సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి అలమండ ఆనందరావు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మంగళవారం పత్రిక ప్రకటనలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అలమండ ఆనందరావు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా నావికాదళం అధికారులు, రెవెన్యూ అధికారులు పరిశీలన పేరుతో ఆయుధ డిపోకు సుమారు 1800 ఎకరాలు అవసరం ఉంటుందని ఇందులో ప్రభుత్వ భూమి 300 ఎకరాల వరకు ఉన్నదని మిగతా 1500 ఎకరాలు పాల్తేరు, పిన్నవలస, రామచంద్రపురం, ముగడ, పూడి వలస. కోడూరు, మల్లంపేట తదితర గ్రామాల రైతుల నుండి భూమిని సేకరించాలి అని ప్రతిపాదన చేస్తున్నారు. ఆయుధ డిపో ఈ ప్రాంతంలో పెట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. సంవత్సరానికి మూడు పంటలు పండే సారవంతమైన భూములను ఈ ఆయుధ డిపో కి ఇవ్వడం వలన రైతులు తీవ్రంగా నష్టపోతారని. బలవంతంగా ప్రభుత్వాలు ఆయుధ డిపో పెట్టాలనే నిర్ణయం విరమించుకోకపోతే భవిష్యత్తులో ఆయా గ్రామాల ప్రజానీకాన్ని ఐక్యం చేసి ఉద్యమాలను ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు

## ఘనంగా ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి జన్మదిన వేడుకలు తరలి వచ్చిన అభిమానులు



**లక్కవరపుకోట మార్చి 25 , మేజర్ న్యూస్ :**
ఎస్ కోట మియోజక వర్గ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి పుట్టినరోజు వేడుకలు ఎల్ కోట లోని ఆమె స్వగృహము లో మంగళవారం టీడీపీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యములో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె నియోజక వర్గం లోని వివిధ మండలాలు గ్రామాల నుంచి తరలి వచ్చిన నాయకులు అభిమానుల మధ్య కేక్ కోసి పుట్టిన రోజు జరుపుకోగా ఆమె నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటూ నాయకులూ కార్యకర్తలు పుష్పగుచ్చాలు ఇచ్చి శు భాకాంక్షలు తెలిపారు అలాగే అన్ని మండలాల అధికారులు వుద్యోగులు తరలి వచ్చి ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్బంగా ఎమ్మెల్యే నివాస ప్రాంతం అంతా వాహనాలు ప్రజల రాకతో కిక్కిరిసి పోయాయి అందరితో అభిమానంగా ఉంటూ అన్న తమ్ముడు అంటూ ఆప్యాయంగా పిలుస్తూ అందరి అభిమానాన్ని ఎమ్మెల్యే పొందారని ఇటువంటి నాయకురాలు టీడీపీ కేడర్ కి దొరకడం తమ అదృష్టంగా అక్కడికి వచ్చిన నాయకులూ కొందరు అభిప్రాయపడ్డారు అలాగే కూటమి ప్రభుత్వము లో భాగస్వామ్యులు అయినా జనేసేన బి జేపీ నాయకులూ కూడా తరలి వచ్చి ఆమెకి శుభాకాంక్షలు తెలిపారు నియోజక వర్గ అభివృద్ధికోసం ఆమె చేస్తున్న కృషిని ఈ సందర్బంగా కూటమి నాయకులు కొనియాడారు ఈ కార్యక్రమం లో టీడీపీ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల రాంప్రసాద్ మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు కొల్లి రమణ మూర్తి మల్లునాయుడు గవర కొర్పొరేషన్ డైరెక్టర్ మల్ల రామకృష్ణ జనసేన నాయకుడు షేక్ ఫిరోజ్ బి జె పీ నుంచి మోహన్ లు అలాగే మిగిలిన అన్ని మండలాల నాయకులూ పాల్గొన్నారు

## టిడిపి ఉమ్మడి ప్రభుత్వంలో పేదలకు ఎటువంటి కార్యక్రమాలు అమలుకాలేదు

### -సీపీఐ నేతలు జి ఈశ్వరయ్య, కామేశ్వరరావు



**పార్వతీపురం, మార్చి 25, మేజర్ న్యూస్:**
కూటమి ప్రభుత్వంఏర్పడి తొమ్మిదినెలలు గడిచినా ఇప్పటి వరకూ పేదలకు ఇళ్ల నిర్మాణం, స్థలాల మంజూరుకు సంబంధించి ఒక్క అడుగూ ముందుకు పడలేదని. దీంతో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో సొంతింటి కళ నెరవేర్చుకోవాలన్న ఆశ సామాన్య కుటుంబాలకు అందని ద్రాక్షగా మిగిలిందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి ఈశ్వరయ్య, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామేశ్వరరావులు ఆరోపించారు. పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఇంటి స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయిలు ప్రభుత్వ ఆర్థిక సాయం అందించాలని మంగళ వారం డిమాండ్ చేశారు.సీపీఐ ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధరావు నేతృత్వంలో ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. అనంతరం లబ్దిదారుల ఇంటి స్థలాలు దరఖాస్తులు కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ హేమలత అందజేశారు.ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో మొదటి విడతగా కొన్ని డివిజన్లో ఉన్న లబ్ధిదారుల ఇంటి స్థలాల దరఖాస్తులు మాత్రమే అందజేయడం జరుగుతుందని ఇంకా మిగతా వారు నుంచి దరఖాస్తులు కూడా రెండవ విడతలో అందజేస్తామని తెలిపారు. సొంత స్థలంఇల్లు కట్టుకునే కుటుంబాలకు ప్రభుత్వం సాయం అందిస్తే ఎన్నో కుటుంబాలకు మేలు జరుగుతుందన్నారు. సర్వేల %-% పేరుతో ప్రభుత్వం కాలక్షేపం చేస్తోందనే ఆయన విమర్శలుచేసారు . గత ప్రభుత్వ హయాంలో ఇళ్ల నిర్మాణ ప్రక్రియ సక్రమంగా ముందుకు సాగలేదని కూటమి అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ సాయం పెంచడంతో ఇళ్లు కట్టుకునేందుకు సొంత స్థలం ఉన్నవారు చాలా మంది ముందుకొస్తున్నారనీ అన్నారు. గ్రామాల్లో ఇంకా గృహ నిర్మాణాలకు సంబంధించిన ప్రక్రియ మొదలు కాలేదని అధికారులు చెబుతున్నారు.ప్రభుత్వం సాయం అందిస్తే ఎన్నో కుటుంబాలకు మేలు జరుగుతుందన్నారు. సర్వేల %-% పేరుతో బుప్రభుత్వం కాలక్షేపం చేస్తోందనే ఆయన విమర్శలుచేసారు . గత ప్రభుత్వ హయాంలో ఇళ్ల నిర్మాణ ప్రక్రియ సక్రమంగా ముందుకు సాగలేదని కూటమి అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ సాయం పెంచడంతో ఇళ్లు కట్టుకునేందుకు సొంత స్థలం ఉన్నవారు చాలా మంది ముందుకొస్తున్నారనీ అన్నారు. గ్రామాల్లో ఇంకా 2014-19 టిడిపి పాలనలోనే ఇదే పరిస్థితి నెలకొందన్నారు. తొలుత మూడేళ్లపాటు ఇళ్ల నిర్మాణాలకు అవకాశం ఇవ్వకుండా తర్వాత ఇచ్చారన్నారు. ఇళ్ల నిర్మాణం పూర్తయ్యే సరికి 2019 ఎన్నికలు వచ్చి. టిడిపి ఓటమి చెందిందన్నారు. తర్వాత వచ్చిన వైసిపి ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో గృహనిర్మాణదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. పట్టణ ప్రాంతంలో రెండు సెంట్ల ఇళ్ల స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలివ్వాలని గతంలో అనేకసార్లు అర్హులైన వారితో వ్యక్తిగత అర్జీలు ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సహాయ కార్యదర్శి జీవన్, కార్యవర్గ సభ్యులు ఇ.వి. నాయుడు, సూరయ్య,గోపి నాయుడు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఆర్ వి ఎస్ కుమార్, ఏఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు నాగభూషణం, రవి కుమార్, సమితి సభ్యులు పువ్వాల ప్రసాద్, బి.టి. నాయుడు, నీలమ్మ నాయకులు మోహన్ రావు, జనార్ధన రావు , యువజన విభాగ నాయకులు సింహాద్రి కిరణ్, త్రినాధ, చీపురుపల్లి విజయకుమార్, పలువురు మహిళలు, సిపిఐ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికైన విద్యార్థులకు అభినందనల

## -పార్వతీపురం ఎమ్మెల్యే విజయచంద్ర



**పార్వతీపురం, మార్చి 25, మేజర్ న్యూస్ :**

పార్వతీపురం మన్యం జిల్లా తరపున అనిల్ కుమార్ శర్మ తైక్వాండో అకాడమీ నుంచి జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులకు ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర మంగళవారం పార్టీ ఆఫీస్ వద్ద అభినందనలు తెలిపారు. అండర్-19 విభాగంలో నలుగురు, అండర్-14 విభాగంలో ముగ్గురు విద్యార్థులు ఏప్రిల్ 6న మణిపూర్‌లోని ఇంఫాల్‌లో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎమ్మెల్యే విజయచంద్ర వీరికి ప్రత్యేకంగా పతకాలు వేసి అభినందనలు తెలియజేశారు . మీరంతా పార్వతీపురం మన్యం జిల్లా తరపున విజయం సాధించి, పతకాలతో తిరిగి రావాలని ఆయన ఆశీస్సులు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కోచ్ అనిల్ శర్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ పోలమాంబ తొమ్మిదవ వారం

## -అమ్మవారిని దర్శించుకున్న వేలాది మంది భక్తులు -ఏప్రిల్ ఒకట వ తేదీన చండీ హోమం , మహా అన్నదాన కార్యక్రమం

**మక్కువ, మార్చి 25, మేజర్ న్యూస్ :-**



ఉత్తరాంధ్రల ఇలవేల్పు శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి జాతరలో భాగంగా తొమ్మిది మంగళ వారం ఘనంగా జరిగింది. తొమ్మిది వ మంగళవారాన్ని పురస్కరించుకొని వేలాది మంది భక్తులు శ్రీ పోలమాంబ అమ్మవారిని దర్శించుకున్నారు. చదురు గుడి , వనం గుడిల్లో శ్రీ పోలమాంబ అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలుచుకున్నారు. అమ్మవారికి ముడుపులు మొక్కుబడులు చెల్లించుకొని అమ్మకు కృపకు పాత్రులైనారు. పవిత్ర గోముఖీ నదిలో స్నానాలు చేసి క్యూలైన్ ద్వారా అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు. అమ్మవారి ప్రతిరూపంగా కొలిచే వనం గుడి వేప చెట్టుకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు ఆలయ కార్య నిర్వహణ అధికారి వివి సూర్యనారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. భక్తులకు కావలసిన ప్రసాదాలు అందుబాటులో ఉంచారు. ఇదిలా ఉండగా.. శ్రీ పోలమాంబ అమ్మవారి తొమ్మిదవ వారం పూర్తి కావడంతో ఏప్రిల్ ఒకటవ తేదీన 10వ మంగళవారాన్ని పురస్కరించుకొని వనం గుడి ప్రాంగణంలో చండీ హోమం తో పాటు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించినునట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి వివి సూర్యనారాయణ వెల్లడించారు. మహా చండీ హోమానికి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి శ్రీ పోలమాంబ అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరుతున్నారు. అలాగే అదే రోజు జరగనున్న మహా అన్నదాన కార్యక్రమానికి భక్తులు విచ్చేసి అమ్మవారి తీర్థప్రసాదాలు స్వకరించాలని ఆయన కోరుతున్నారు.

# ప్రమాదంలో ప్రజారోగ్యం..జిల్లాలో డీజేల హోరు

## -పండగలు, శుభకార్యాల్లో జోరుగా వినియోగం - పెరుగుతున్న శబ్ద కాలుష్యం-వినికిడి, గుండె సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉందంటున్న నిపుణులు

**పార్వతీపురం, మార్చి 25 , మేజర్ న్యూస్ :**



పార్వతీపురం లో పండగలైనా. వివాహాలైనా.. ఇంకే శుభకార్యమైనాడీజే ఉండాల్సిందే. ప్రస్తుత రోజుల్లో డీజే సౌండ్ అనేది ట్రెండ్గా మారింది, జిల్లాలో వాటి వినియోగం ఇటీవల కాలంలో బాగా పెరిగిపోయింది. డీజే సౌండ్ సిస్టమ్ లేకుండా ఏ కార్యాలు జరగడం లేదంటే అతిశయోక్తి కాదు. కార్యాల్లో మరింత ఉత్సాహం.. జోష్ కోసం వాటిని ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇందుకోసం ఖర్చుకు కూడా ఏమాత్రం వెనకాడడం లేదు. నేటి యువత ఎక్కువగా వాటిపై ఆసక్తి చూపుతుండడంతో పల్లె, పట్టణం అనే తేడా లేకుండా అంతటా డీజేల హోరు వినిపి స్తోంది. అయితే ఇదే సమయంలో జిల్లా లో శబ్ద కాలుష్యం బాగా పెరిగిపో తోంది. డీజేల మోత తో అనేక సమస్యలు ఉత్పన్న మవుతున్నా యి. ప్రధానంగా విని కిడి, గుండె సంబంధి త వ్యాధులు వచ్చే అవకాశం ఉందని వైద్యనిపుణులు చెబుతున్నారు.డీజే వాహనాలు రహదారులపై వెళ్తున్న సమయంలో ఆ సౌండ్కు ఇళ్లు, దుకాణాల సముదాయాలు తదితర వస్తు సా మగ్రి వైబ్రేషన్కు గురవుతున్నాయి. అంటే ఏ స్థాయిలో డీజే సౌండ్లు వాడుతున్నారో అర్థం చేసుకోవచ్చు. డీజే సౌండ్స్ వల్ల వినికిడి శక్తి తగ్గడం తో పాటు గుండె సంబంధిత సమస్యలు తలెత్తుతున్నాయి. వృద్ధులు, చిన్నారు లు గుండె నొప్పితో ఆసుపత్రుల్లో చేరాల్సి వస్తోంది. అనవసర ఆందోళన, చికాకు, రోడ్డు ప్రమాదాలు.. ఇలా అనేక రకాల సమస్యలు ఎదురవుతున్న ప్పటికీ వాటిని లె క్కచేయడం లేదు. జిల్లా వ్యాప్తంగా వందలాది సంఖ్యలో ఉన్న డీజే సౌండ్ను నిబం ధనలకు విరుద్ధంగా వినియోగిస్తుండడం వల్ల ప్రజారోగ్యం ప్రమాదంలో పడుతోంది.సాధారణ శబ్దం కన్నా ఐదు శాతం మించితే 34 శాతం కాబియోవాస్క్యులర్ పెరుగు తుంది. దీనివల్ల హార్ట్ అటాక్ వంటి తీవ్రమైన సమస్యలు వచ్చే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. సాధారణ శబ్దానికి మించి గుండె కొట్టుకొనే వేగంలో మార్పు. వస్తుంది. శబ్దం 60 డిజిబుల్స్ దాటితే సమస్య మొదలైనట్టే. అందుకే ఏ సౌండ్ అయినా పరిమితికి మించకుండా చూసుకోవాలి. ప్రస్తుతం డీజేలు వంద నుంచి 150 డిజిబుల్స్ వరకు వినియోగిస్తున్నారు. వాటివల్ల ఇప్పటికిప్పుడే ప్రమాదం కనిపించక పోవచ్చు. కొన్ని రోజుల తర్వాత అయినా సమస్యలు వచ్చే అవకాశముందని వైద్యులు చెబుతున్నారు.. ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లావాసులు కోరుతున్నారు అనుమతులు తప్పనిసరి..డీజే సౌండ్ సిస్టమ్ వినియోగించాల్సిన వారు తప్పనిసరిగా అనుమతులు పొందాల్సిందే. అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా డీజే సౌండ్ను వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. పక్కవారికి ఇబ్బంది కలిగేలా ప్రజారోగ్యానికి నష్టం వాటిల్లేలా ఎవరైనా వ్యవహరిస్తే సహించేది లేదు నిబంధనలు ఉన్నా..పరిమితికి మించి సౌండ్ సిస్టమ్ను ఉపయోగించరాదని, పక్కవారికి ఇబ్బంది కలిగించకూడదనే నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని ఎవరూ పాటించడం లేదు. డీజేల సౌండ్తో దడ పుట్టిస్తున్నారు. దీనిపై అధికార యంత్రాంగం కూడా చూసీచూడనట్టు వ్యవహరించడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు.

# చదువు ఒక్కటే పేదరికాన్ని రూపమాపగలదు

## - ఐటిడిఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి

**సీతంపేట మార్చి 25మేజర్ న్యూస్**



పదో తరగతి పరీక్షలు బాగా రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఐటీడీఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన సామరెల్లి బాలికల ఆశ్రమ పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ పరీక్షలకు బాగా ప్రిపేర్ కావాలని అన్నారు. చదువు ఒక్కటే పేదరికాన్ని రూపుమాపగలదని విద్యార్థులకు సూచించారు.పదో తరగతి పూర్తయ్యాక ఎవరు చదువు ఆపివేయొద్దని ప్రతి ఒక్కరు ఉన్నత చదువులను కొనసాగించాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉపాధ్యాయ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం భాస్కరరావు, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పంచాయితీలో కలపండి: గిరిజనులు మొర



**పార్వతిపురం రూరల్ మార్చి 25 (మేజర్ న్యూస్):**

బ్రతుకుతెరువు కోసం వలస వచ్చి అనేక ఏళ్ళు అవుతున్న తమకు ప్రభుత్వ పరంగా ఏ ఒక్క సహాయం అందలేదని ,ముఖ్యంగా రేషన్ కార్డు గాని ,పెన్షన్ గాని , సాగు చేస్తున్న భూమి హక్కు పత్రాలు గాని అందలేదని ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి తమను పెదమరికి పంచాయతీలో కలపాలని గిరిజనులు వేడుకుంటున్నారు. మంగళవారం సిపిఎం పార్టీ నాయకులు పి రాము ఆధ్వర్యంలో రేవతి కూడా గిరిజనులు పెద్ద ఎత్తున పెదమరికి సచివాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. 40 ఏళ్ల క్రితం సాలూరు నుంచి వలస వచ్చి ఇక్కడ స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవన సాగిస్తున్నామని గిరిజనులు అన్నారు .అప్పటినుంచి తమకు ప్రభుత్వం నుంచి రావాల్సిన ఒక్క పథకం మంజూరు కావడం లేదని, ముఖ్యంగా ఈ ప్రాంత నివాసిగా ఆధార్ కార్డు గాని, ఓటు కార్డు గాని, రేషన్ కార్డు వంటి ఒక్క హక్కు పత్రాలు కూడా సంబంధిత అధికారులు జారీ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్న ఒరిస్సా ప్రాంతానికి చెందిన వారిగా చెప్పి దాటవేస్తున్నరని దీని మూలంగా తమ ప్రాణాలకు రక్షణ లేకుండా పోతుందని, ఇంతకు పెద్దమరికి పంచాయతీ ఒరిస్సా రాష్ట్రానికి చెందుతుందా లేక ఆంధ్రాలో ఉంటుందా? తేల్చి తమ కుటుంబాలకు న్యాయం చేయాలని అన్నారు. అటవీ శాఖ అధికారుల రికార్డుల ప్రకారం పెదమరికి పంచాయతీ రేవతి గూడ గిరిజన తాండ ఆంధ్ర సరిహద్దుల్లో ఉన్నట్లు సర్వేలో తేలిందని ,అయితే కేవలం రాజకీయంగా ఉపయోగించుకోవడం తప్ప గిరిజనులకు పాలకులు ఈ విధంగా న్యాయం చేయడం లేదని రాము ఆరోపించారు. ఎప్పటినుంచో స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవనోసాగిస్తున్న గిరిజనులకు ప్రభుత్వం న్యాయం చేయాలని, వారికి కేటాయించాల్సిన రేషన్ కార్డు ఆధార్ కార్డు ఓట్ కార్డు వంటివి తక్షణమే మంజూరు చేయాలని ముఖ్యంగా వారు సాగు చేస్తున్న భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే భవిష్యత్తులో గిరిజంతో కలిసి తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ పై శిక్షణ




**పార్వతీపురం,మార్చి25, మేజర్ న్యూస్ :**

గ్రామీణ స్థాయిలో మెరుగైన వైద్య సేవలు అందజేసేందుకు సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ(%జూఎజ%) శిక్షణా పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేయాలని వైద్యారోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్మోహనరావు సూచించారు. వైద్యాధికారులు,సిహెచ్ఓ లకు బ్యాచ్ ల వారీగా నిర్వహించిన రీ ఓరియంటేషన్ శిక్షణా కార్యక్రమంలో మంగళవారం స్థానిక ఎన్జీఓ హోమ్ లో డాక్టర్ జగన్మోహన్ పలు ఆరోగ్య అంశాలపై శిక్షణ ఇచ్చారు. నోటి సంబంధిత వ్యాదులు, చెవి, ముక్కు,గొంతు,దృష్టి సమస్యలు, మానసిక ఆరోగ్యం, రుగ్మతలు,నరాల సంబంధిత వ్యాదులు,వృద్ధుల ఆరోగ్య సంరక్షణ,అత్యవసర ప్రాథమిక వైద్యం పై వివరించారు. పలు రకాల వ్యాదులకు గల మూల కారణాలు, క్షేత్ర స్థాయిలో వాటిని సులభంగా గుర్తించే విధానం,చికిత్స,పర్యవేక్షణ, నివారణ చర్యలపై వివరించారు.ఆరోగ్య కేంద్రాల్లో,క్షేత్ర స్థాయిలో నూ వైద్య సేవలు మరింతగా విస్తృతం చేసి ప్రజారోగ్యం మెరుగుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారులు డా పిఎల్. రఘుకుమార్, డా ఎం. వినోద్ కుమార్,కార్యాలయ సిబ్బంది జగన్నాథం,యోగీశ్వరరెడ్డి,సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన డి ఎస్సీ పై ప్రకటన చేయాలి.

**గుమ్మలక్ష్మీపురం, మార్చి 25, (మేజర్ న్యూస్).**

జీ ఓ నెంబర్ 3 పునరుద్దరణ చేసి లేదా ఆ తరహా మరో జీ ఓ ఇచ్చి గిరిజన డిఎస్సీపై రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి ప్రకటన చేయాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ డిమాండ్ చేసారు.ఈ మేరకు మంగళవారం రంజిత్ కుమార్ మాట్లాడుతూ, మంగళవారం అమరావతి లో జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ,ఏప్రిల్ మొదటి వారంలో "మెగా డి ఎస్సీ" నోటిఫికేషన్ ఇచ్చి జూన్ నాటికి నియామకాలు పూర్తి చేస్తామని ప్రకటించినందుకు హర్షం వ్యక్తం చేసిన రంజిత్ కుమార్ "గిరిజన డిఎస్సీ" సంగతి ఏమిటని ప్రశ్నించారు.ఎన్నికల ముందు జీ ఓ నెంబర్ 3పునరుద్దరణ చేసిగిరిజన (షెడ్యూల్డ్) ప్రాంతంలోఉపాధ్యాయ ఉద్యోగాలు గిజనులకే ఇస్తామన్న హామీ నిలబెట్టుకోవాలని డిమాండ్ చేసారు.ఈ మేరకు 27న (గురువారం )పార్వతీపురం ఐ టి డి ఏ, పీ ఓ కు వినతిపత్రం ఇస్తామని గిరిజన నిరుద్యోగ ఉపాధ్యాయ అభ్యర్డులు ఐ టి డి ఏ కు రావాలని రంజిత్ కుమార్ కోరారు.

## జీడి పంటకు అధిక ధర పొందాలి.

### -సౌత్ ఆసియా లిసర్టిఫికేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ నీల్ కాంత్.



**గుమ్మలక్ష్మీపురం మార్చి 25 (మేజర్ న్యూస్).**

గిరిజన రైతులు జీడి పంటకు అధిక ధరను పొందాలని సౌత్ ఆసియా సర్టిఫికేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ నీల్ కాంత్ అన్నారు రాష్ట్ర రైతు సాధికార సంస్థ సహకారంతో రైన్ ఫారెస్ట్ అలియన్స్ నిర్వహణలో చేపడుతున్న రైన్ ఫారెస్ట్ అలియన్స్ సర్టిఫికేషన్ కార్యక్రమంలో భాగంగా మూడు రోజుల పాటు శిక్షణలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ మేరకు మండలంలోని ఆది తల్లి రైతు ఉత్పత్తి దారుల కంపెనీ సభ్యులతో బుడ్డెం ఖర్జ గ్రామంలో సమావేసాన్ని నిర్వహించారు. రేయన్ ఫారెస్ట్ అలియన్స్ గత 38 సంవత్సరాల నుంచి కాఫీ, టీ, ,అరటి,కోకో,పామ్ ఆయిల్, జీడిమామిడి, సుగంధ ద్రవ్యాలు మొదలగు పంటలకు సర్టిఫికేషన్ చేయడం జరుగుతుందని అన్నారు.సుమారు 70 కి పైగా దేశాలలో సర్టిఫికేషన్ చేసి రైతులు యొక్క ఉత్పత్తులను అదనపు ధర పొందేలా చేయడం జరుగుతుందని, సర్టిఫికేషన్ చేయడం వలన ఇతర రాష్ట్రాలకు, దేశాలకు ఎగుమతులు చేయడానికి ఆస్కారం కలుగుతుందన్నారు. ఆది తల్లి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లోని 563 మంది సభ్యులతో వారు పండించే పంటలకు సర్టిఫికేషన్ చేయడానికి అదనపు ధర పొందే విధంగా జట్టు సంస్థ సహకారంతో ప్రణాళికలు తయారు చేయడం జరుగుతుందని, దీనివలన రైతులు యొక్క ఆర్థిక పరిస్థితి మెరుగుపరడమే కాకుండా పండిన పంటకు సరైన ధర లభించడం వలన అదనపు ఆదాయం పొందగలరని, రాబోయే రోజుల్లో రైతులు పండించిన పంటలకు సర్టిఫికేషన్ చేసుకుని తమ ఉత్పత్తులను విక్రయించిన యెడల వినియోగదారులు పోటీపడి కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. శ్రమ లేకుండా, దళారులు బెడద లేకుండా, రైతులుకు ప్రత్యక్షంగా ఆదాయం అందుకోడానికి ఇదొక చక్కని అవకాశం లభిస్తుందని అన్నారు. అందుకు రైతులు కూడా వారి యొక్క ఉత్పత్తులను ఏ విధమైన రసాయనిక ఎరువులు- పురుగు మందులు వాడుకుంటా సహజ సిద్ధంగా లభించే వనరులనులను ఉపయోగించుకుని పండించుకొని సర్టిఫికేషన్ చేసుకొని విక్రయించిన యెడల అదనపు ప్రయోజనం కలుగుతుందన్నారుఈ కార్యక్రమంలో సబల్ ప్రాజెక్టు రాష్ట్ర అధికారి పి.వినూత్న, సభ్యులు నేపా, శ్రీధర్, రోజా చంద్ జట్టు కో డైరెక్టర్, ఏపీసీఎన్ఎఫ్ ఎం.ఎం.ఎల్ గణేష్ శరత్చంద్ర, గొల్లు మురళీ మోహన్, జీవ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జి. ప్రబోధ్, అధితల్లి సీఈఓ పెకాపు మురళీ, డైరెక్టర్లు సీతారాం, ప్రసాద్, మిన్నా రావు, భీమా రావు, కొండబారిడి లాండ్ స్కేప్ కో ఆర్డినేటర్ మణికుమార్, మా తోట రైతులు పాల్గొన్నారు.

## వర్మీ కంపోస్ట్ పై గ్రీన్ అంబాసిడర్స్ కు శిక్షణ



**సీతంపేట మార్చి 25మేజర్ న్యూస్**

పంచాయతీరాజ్ కమిషనర్ గారి ఆదేశాల ప్రాప్తికి సీతంపేటమండలంసీతంపేటగ్రామపంచాయతీ స్వచ్ఛ సంపద కేంద్రం నందు పాలకొండ మండలంలో కల అందరూ క్లాప్ మిత్రులకు మరియు గ్రీన్ గార్డులకు పంచాయతీ కార్యదర్శులు అందరికీ ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం సీతంపేట స్వచ్ఛ సంపద కేంద్రం నందు మంగళవారం జరిగినది.అందులో భాగంగా ప్రతి ఇంటి నుండి చెత్తను ఏ విధంగా గ్రీన్ అంబాసిడర్స్ అనేవారు సేకరించాలి ఏ విధంగా వేరుచేసి దానిని వర్మీ కంపోస్ట్ గా మార్చాలి అనే పద్ధతులపై శిక్షణా కార్యక్రమం నిర్వహించబడినది.సదరు కార్యక్రమం కు డివిజనల్ లెవెల్ పంచాయతీ అధికారి జే రాంప్రసాద్, ఎంపీడీవో శ్రీమతి కె గీతాంజలి, ఈవోపీఆర్డి తాడంగి కృష్ణ రావు మరియు పాలకొండ మండలంలో గల అందరు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సచివాలయంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయరా

**-గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో సచివాలయంలో ఇన్చార్జిల పరిపాలన.**

**గుమ్మలక్ష్మీపురం, మార్చి 25 (మేజర్ న్యూస్).**



గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో ఉన్న సచివాలయంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయరా అని మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు బోత్తాడ గౌరీశంకర్రావు ప్రశ్నిస్తున్నారు. తమ సచివాలయం లో పంచాయతీ కార్యదర్శి, గ్రామ రెవెన్యూ అధికారి, అగ్రికల్చర్ అసిస్టెంట్ మరియు సచివాలయ లైన్మెన్ పోస్ట్ లు నేటి వరకు మంజూరు కాలేదనీ, దీంతో ప్రజలకు సేవలు ఎలా అందుతాయని అన్నారు.ఉన్న గ్రామ రెవెన్యూ సర్వేయర్ని తహాసిల్దార్ ఆఫీస్ కి పరిమితం చేశారని,ఈ విధంగా చేస్తే ఏ ఉద్దేశంతో సచివాలయ వ్యవస్థ ఏర్పడిందో, ప్రజల వద్దకు సేవలని అనుకున్నారోఆ సేవలు ప్రజలకు అందలేని పరిస్థితి ఏర్పడిందన్నారు.గుమ్మలక్ష్మీపురం పంచాయతీ కార్యదర్శి ఇంచార్జ్ పరిపాలన, గ్రామ రెవెన్యూ అధికారి లేకపోవడం వల్ల నిత్యం మండల రెవెన్యూ కార్యాలయానికి వెళ్లి సర్టిఫికెట్స్ చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ మేరకు గుమ్మలక్ష్మీపురంలో రెగ్యులర్ ఉద్యోగులను ఏర్పాటు చేసి, సేవలన్నీ సచివాలయంలోనే ప్రజలకు చేరాలని ప్రజల తరుపున ప్రశ్నిస్తున్నామని గౌరీ శంకర్ అన్నారు.

## నేడు బహిరంగ వేలం పాట

**ఆమదాలవలస, మార్చి 25, మేజర్ న్యూస్**



ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో ఉన్న రోజువారీ మార్కెట్, కమేళాకు సంబంధించి ఆశీలు వసూలు చేయడానికి 2025-26 ఆర్థిక సంవత్సరానికి బహిరంగ వేలం పాట నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ పూజారి బాలాజీ ప్రసాద్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. గతంలో నిర్వహించిన వేలం పాట వాయిదా పడినందువలన మరలా బుధవారం ఉదయం 10:30 గంటలకు మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఈ వేలంపాట నిర్వహించబడుతుందన్నారు. ఆసక్తి గలవారు ఈ వేలం పాటలో పాల్గొనాలని కోరారు.

## దారమల్లి పాఠశాల విద్యాప్రమాణాలు భేష్

### -డైప్యూటీ డిఈఓ ప్రసన్న కుమార్

**సీతంపేట మార్చి 25 మేజర్ న్యూస్**



ప్రభుత్వ ప్రాదిమిక పాఠశాల దారమల్లి ని మంగళవారం ఐటీడిఏ డిప్యూటీ డీ ఈ ఓ ప్రసన్న కుమార్ మంగళవారం సందర్శించారు. 90/101.విద్యార్థులు, నలుగురు ఉపాధ్యాయులు హాజరైనారు. సిలబస్, వర్క్ బుక్స్, విద్యార్థులు విద్యాస్తాయి పరిశీలించడం జరిగినది, మధ్యాహ్న భోజనపథకం సంతృప్తికరంఅన్నారు. హనీ అనే ఒకటవ తరగతి విద్యార్థిని ఎక్కాలు చక్కగా చెప్పినందుకు ఉప విద్యాసా కాధికారి అభినందించారు. పాఠశాల నిర్వహణ సంతృప్తికరంగా ఉందన్నారు

## నేడు సబ్సిడీ రుణాల ఎంపికకు ఇంటర్వ్యూలు

**-మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి -దరఖాస్తుదారులు ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలి -ఎంపీడీవో పైడితల్లి వెల్లడి**

**గరుగుబిల్లి, మార్చి25, మేజర్ న్యూస్:**



బి సి కార్పొరేషన్ ద్వారా మంజూరు చేయనున్న సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తులు చేసు కున్న వారు బుధవారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో నిర్వహించనున్న ఇంటర్వ్యూలకు హాజరు కావాల్సి ఉందని మండల పరిషత్తు అభివృద్ధి అధికారి జి పైడితల్లి తెలిపారు.మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మంగళ వారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. సబ్సిడీ రుణాలు మంజూరు నిమిత్తం ఆయా గ్రామాల నుంచి పలువురు దరఖాస్తులు చేసుకోవడం జరిగిందన్నారు. దరఖాస్తులు చేసు కున్న వారికి రుణాలు మంజూరు నిమిత్తం బ్యాంక్ అధికారుల సమ క్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించ నున్నామని పేర్కొన్నారు. దరఖాస్తు దారులు ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో ఇంటర్వ్యూలకు హాజరు కావలసి ఉందని ఎంపీడీవో పైడితల్లి వెల్లడించారు.రేషన్ కార్డు,కుల ధ్రువీకరణ, ఆధార్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ, పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు తో మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయములో నిర్వహించనున్న ఇంటర్వ్యూకు హాజరు కావలసి ఉందన్నారు.

## కుళాయి, ఇంటి పన్నులు బకాయిలు పై 50 శాతం మాఫీ

### - పన్నులు వసూలు వేగవంతం చేయాలి:- మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి

**బొబ్బిలి, మార్చి 25: మేజర్ న్యూస్:**



రాష్ట్ర ప్రభుత్వం కుళాయి, ఇంటి పన్నులు వసూలు పై 50 శాతం రాయితీ ప్రకటించిందని మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ చాంబర్లోసిబ్బంది తో సమీక్ష సమావేశం నిర్వహించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వులు నెం. 46, తే. 25.03.2025ది ననుసరించి ఇంటి పన్నులు మరియు ఖాళీ స్తలముల పన్నులపై 50 శాతం వడ్డీ మాఫీ ప్రభుత్వం వారు ప్రకటించినందున పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలసిందిగా ఆదేశించారు.ప్రభుత్వం వారు ఇచ్చినటువంటి ఈ అవకాశాన్ని ప్రజలు యావన్మంది సద్వినియోగం చేసుకొని వెంటనే ఇంటి పన్నులు మరియు ఖాళీ స్థలముల పన్నులను ఏక మొత్తంగా చెల్లించాల్సిందిగా తెలియజేశారు. ఇదివరకే వడ్డీతో చెల్లించిన అసెస్మెంట్లకు సైతం ఈ 50 శాతం వడ్డీ మాఫీ వర్తిస్తుందని, ఆ మొత్తం రాబోయే అర్థ సంవత్సరమునకు జమ చేయబడుతుందని తెలియజేశారు.సకాలంలో పన్నులు చెల్లించండి- పురపాలక సంఘ అభివృద్ధికి సహకరించండి.

# మాటలు కన్న ఆచరణ ప్రధానం

**-ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త కంచుమోజు రామ్మోహనరావు మాస్టారు...-భాగవతోత్తములు బి హరిప్రసాద్, రాంప్రసాద్ సాహులు...-పాల్గొన్న సింహాచలం,కాశినాయుడు, అన్నపూర్ణమ్మ,తదితరులు**



**గరుగుబిల్లి,ఆగస్టు12, మేజర్ న్యూస్:**

మాటలు కన్నా ఆచరణ ప్రధానం అని, వేయి మాటలు చెప్పే కన్న ఒకటి చేసి చూపించడం మేలు అని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, భగవ ద్గీత ఉపాసకులు,మరియు భాగవ తోత్తములు కంచుమోజు రామ్మో హనరావు అన్నారు.మండల పరిధి లోని రావుపల్లి గ్రామంలో పెద్దవీధి రామ మందిరం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం రాత్రి సత్సంగ ప్రవచనంలు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గుళ్ళ కాశినాయుడు మాస్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భక్తులను ఉద్దేశించి భగవద్గీత ఉపాసకులు రామ్మోహనరావు మాస్టారు మాట్లాడారు.ప్రసంగాలు, ఉపన్యాసాలు, వినిపించేవారు ముందు వాటిని ఆచరించాలన్నారు. లేదంటే అవి వినేవారిపై ఎలాంటి ప్రభావాన్ని చూపలేవని పేర్కొన్నారు. చెప్పేది ఆచరించి ఉన్నప్పుడే మాటల్లో నిజాయితీ ప్రాముఖ్యత వినే వారికి వినిపిస్తుందన్నారు. ఆచరించకుండా ఉపన్యాసాలు ఇచ్చేవారు సరైన విశ్లేషణ చేయ లేరన్నారు.అదేవిధంగా వినే వారి హృదయమును కదిలించలేరని తెలిపారు.భగవంతుడు కష్టాలు ఇస్తున్నాడని ఆయనను నిందించ కూడదని, భగవంతుడుఎల్లప్పుడూ మంచినే చేస్తాడని తెలిపారు. మక్కువ చెందిన ప్రవచనకర్త, భాగవతోత్తములు బి హరిప్రసాద్ మాస్టారు, రాంప్రసాద్ సాహూలు శ్రీ భగవద్గీత మరియు శ్రీమద్ భాగవతములపై భక్తుల ఉద్దేశించి మాట్లా డారు.ఈకార్యక్రమంలో ఆర్ ప్రకాష్, చందక సింహాచలం, రామమందిరం కమిటీ సభ్యులు గుళ్ళ కాశినాయుడు,గుళ్ళ అన్నపూర్ణమ్మ,బంకుపల్లి సూర్యనారాయణశర్మ, గుళ్ల శంకర రావు, చింతాడ రుద్రకోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి విద్యానికేతన్ విద్యార్థి నవోదయ కు ఎంపిక.

**-అభినందించిన పాఠశాల కరస్పాండెంట్ విమల కుమారి.**

**గుమ్మలక్ష్మీపురం, మార్చి 26 (మేజర్ న్యూస్).**




స్థానిక శ్రీ సరస్వతి విద్యానికేతన్ లో చదువుతున్న గిరిజన విద్యార్థి పత్తిక హర్ష వర్ధన్ నవోదయ పాఠశాల కి ఎంపికయ్యాడు. పాఠశాల నుండి 8 మంది విద్యార్థులు హాజరయ్యారని ఈ మేరకు హర్షవర్ధన్ ఎంపిక కావడం పట్ల తమ పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.మా విద్యార్థి అయిన "హర్ష వర్ధన్"నవోదయ పాఠశాలకు ఐదో తరగతికి ఎంపిక కావడం పట్ల నవోదయ కోచింగ్ ఇచ్చిన టీచర్లు కు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నానని ఆమె తెలిపారు.

# మెగా జాబ్ మేళా



**పాలకొండ, మేజర్ న్యూస్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనలో భాగంగా పాలకొండ నియోజకవర్గం సంబంధించి స్థానిక శ్రీ సత్య సాయి డిగ్రీ కళాశాల ఆవరణంలో మెగా జాబ్ మేళ నిర్వహించటం జరిగింది. ఈ జాబ్ మేళా కి 15 కంపెనీ ప్రతినిధులు హాజరయ్యారు.మంగళవారం జరిగిన ఈ జాబ్ మేళాకు కు సుమారు 245 మంది ఇంటర్వ్యూలకు హాజరుకాగా అందులో 83 మంది వివిధ కంపనీలో ఎంపిక కావడం జరిగింది . ఈ యొక్క జాబ్ మేళ కార్యక్రమం లో శాసన మండలి సభ్యులు మరియు ప్రభుత్వ విప్ నిమ్మక జయకృష్ణ జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి కె సాయి కృష్ణ చైతన్య , శ్రీ సత్య సాయి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఏ.శ్రీనివాస రావు , శ్రీ సత్య సాయి మేనేజింగ్ డైరెక్టర్ లిబీ. లక్ష్మి నారాయణా, డీ.వీ. రమణ హజరుయ్యరు. శాసన సభ్యులు పాలకొండ నియోజకవర్గం నిమ్మక జయకృష్ణ మాట్లాడుతూ ఇలాంటి జాబ్ మేళాను సద్వినియోగం చేసుకొని యువతీ యువకులు మంచి ఉద్యోగం పొందాలి అని కోరారు. శ్రీ సత్యసాయి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఏ శ్రీనివాసరావు వొచ్చిన నిరుద్యోగ యువతీ యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ నియోజకవర్గం

## జవహర్ నవోదయలో తిరుమల సాయి హైస్కూల్ విద్యార్థులు హేట్రిక్ ప్రభంజనం.

**-ఒకే పాఠశాల నుండి 8. మంది విద్యార్థులు ఎంపిక.**




**గుమ్మలక్ష్మీపురం, మార్చి 26 (మేజర్ న్యూస్).**

జియమ్మవలస మండలం, పెద మేరంగి జంక్షన్ లో గల తిరుమల సాయి హైస్కూల్ విద్యార్థులు 2024-2025. జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షలో ఈ ఏడాది 8 మంది ఎంపిక కాబడ్డారు. దీనితో మొత్తం ఒకే పాఠశాల నుండి అత్యధిక 133 మంది ఎంపిక కాబడి ఉమ్మడి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచింది ఈ మేరకు ఆ పాఠశాల విద్యార్థులు.కొండగొర్రి షర్మిల, పొట్నూరు చైత్ర, కర్రి జాహ్నవి, గుల్ల కుందన శ్రీ చరణి, కొండగొర్రి వేదంత్, మండంగి కార్తికేయ, ఎర్ర తులశిధర్, గుంట్రెద్ది మహీధర్.విద్యార్థుల విజయం పట్ల పాఠశాల అకడమిక్ డైరెక్టర్ రౌతు వెంకటరమణ, ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియచేసారు.

# అనారోగ్యంతో అంగన్వాడి వర్కర్ భవాని మృతి

**-భవాని కుటుంబ సభ్యులను ఓదార్చిన పిఓ సుగుణకుమారి తదితరులు -దహన సంస్కారాల నిమిత్తం15 వేల రూపాయలు అందించిన పి ఓ సుగుణకుమారి-పాల్గొన్న సూపర్వైజర్ రౌతు లక్ష్మి, యూనియన్ నాయకులు చింతాడ గౌరమ్మ,తదితరులు**

**గరుగుబిల్లి, మార్చి 25,మేజర్ న్యూస్:**



మండల పరిధిలోని శివ్వాం గ్రామంలోని అంగన్వాడి కేంద్రం(2)లో అంగన్వాడి వర్కర్ గా పనిచేస్తున్న పి భవాని సోమవారం మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న అంగన్వాడి వర్కర్ భవాని ఆసుపత్రిలో చికిత్స పొందు తూ మృతి చెందారు.ఈమేరకు మృత దేహమును స్వగ్రామం శివ్వా%శీ% తీసుకురావడంతో మంగళ వారం కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి గొట్టాపు సుగుణకుమారి, సూపర్వైజర్లు రౌతు లక్ష్మీ ,నల్ల గౌరమ్మ, అంగన్వాడి వర్కర్స్ మరియు హెల్పర్ల యూనియన్ నాయకులు చింతాడ గౌరమ్మతో పాటు అంగన్ వాడి వర్కర్లు భవాని మృతదేహంకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపమును తెలియజేశారు. దహన సంస్కారాలు నిమిత్తం 15వేల రూపాయలు నగదును పీవో సుగుణకుమారి, సూపర్వైజర్ లక్ష్మి లు కుటుంబ సభ్యులకు అందజేశా రు.

## డిఎం%హెచ్ఓ భాస్కరావు విస్తృతతనిఖీలు

**-రక్తహీనత పై దృష్టి సారించండి**



**సీతంపేట మార్చి 25మేజర్ న్యూస్**

భామిని,సీతంపేట,మార్చి25: ప్రజారోగ్యం దృష్ట్యా ఆరోగ్య కార్యక్రమాలను పక్కాగా అమలు చేసి పురోగతి సాధించాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు సూచించారు. మండలంలో భామిని,బత్తిలి,బాలేరు మరియు కుసిమి ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలను మంగళవారం ఆయన తనిఖీలు చేపట్టారు.సిబ్బంది హాజరు రిజిస్టర్ పరిశీలించి ఎఫ్ఆర్ఎస్ హాజరు నమోదు పై ఆరా తీసారు.ఓపి రికార్డులో ఆరోగ్య తనిఖీలు,చికిత్సా వివరాలు పరిశీలించి రోగుల ఆరోగ్య సమస్యలు స్పష్టంగా తెలుసుకోవాలని సూచించారు.వార్డులో రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకున్నారు.ల్యాబ్ రికార్డులు తనిఖీ చేసారు.జ్వరాలు ఎక్కడైనా నమోదు అవుతున్నాయా ఆరా తీసి మలేరియా,డెంగ్యూ పరీక్షలు సకాలంలో చేపట్టాలని ఆదేశించారు.మందుల నిల్వలు, ఓఆర్ఎస్ ప్యాకెట్ల లభ్యత పరిశీలించి అన్ని గ్రామీణ ఆరోగ్య కేంద్రాల్లో ఓఆర్ఎస్ అందుబాటులో ఉండాలని డీహైడ్రేషన్,వడదెబ్బపై విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు.లేబర్ రూమ్ తనిఖీ చేసి సాధారణ ప్రసవాలు జరుగుతున్న తీరుపై ఆరా తీశారు.ఇహెచ్ఆర్ నమోదు పరిశీలించారు.విద్యుత్ అంతరాయం లేకుండా పిహెచ్సీ లో బ్యాటరీ పనితీరు ఎప్పటికప్పుడు చూసుకోవాలన్నారు.పిహెచ్సీ ఆవరణలో న్యూట్రీగార్డెన్ పరిశీలించారు.డాక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ రక్తహీనత నివారణపై సమిష్టిగా కృషి చేయాలని ఎనీమియా ఏక్షన్ కమిటీలు నిర్వహిస్తూ పురోగతి సాదించేలా కార్యాచరణ చేయాలన్నారు. హైరిస్క్ గర్భిణీల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.వేసవి కాలంలో ప్రబలే రుగ్మతలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలపై ప్రజలను అప్రమత్తం చేయాలని,ఓఆర్ఎస్,జింక్ కార్నర్స్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా జి.శివకుమార్,డా సోయల్,డా రవీంద్ర,డా.దామోదర్,డా.సంతోషిలక్ష్మి,డా.చాందిని,డా.శివ శంకర్ డిఎస్ఓ శంకర్, సిసి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి వైద్య ఖర్చులకు ఉపాధ్యాయులు ఆర్థికసాయం



**నెల్లిమర్ల, మార్చి 25, మేజర్ న్యూస్:**

మండలంలోని మొయిద ఉన్నత పాఠశాల 7వ తరగతి చదువుతున్న జరజాపుపేట గ్రామానికి చెందిన అమరావు అజయ్ కి వైద్య ఖర్చులకు ఉపాధ్యాయులు ఆర్థిక సాయం అందించారు. విద్యార్థిఇటీవల ఊపిరితిత్తుల సమస్యకు గురై తీవ్రమైన అనారోగ్యంతో విశాఖలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేరారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయిని బేతా మహాలక్ష్మి, ఉపాధ్యాయులు పెద్ద మనసు చాటారు. విద్యార్థి అజయ్ వైద్య ఖర్చులకు లక్షల్లో ఖర్చు అవుతుండడంతో తాము విరాళాలుగా రూ.45వేలు సేకరించారు. ప్రధానోపాధ్యాయిని మహాలక్ష్మితో పాటు, ఉపాధ్యాయులు మంగళవారం విశాఖలోని ఆసుపత్రికి వెళ్లి అజయ్ తల్లిదండ్రులకు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కాళ్ల అప్పారావు, భోగాపురపు శ్రీనివాసరావు, బొంతు వైకుంఠం తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు మానవతా దృక్పథానికి విద్యార్థి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్యం పై శ్రద్ధ

## -అటవీ శాఖ ఉద్యోగులకు ప్రత్యేక వైద్య పరీక్షలు : జిల్లా ప్రోగ్రాం అధికారి



**పార్వతీపురం రూరల్ మార్చి 25 (మేజర్ న్యూస్):**

ప్రభుత్వంలో వివిధ శాఖలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు వారి వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని ఒత్తిళ్లకు గురికాకుండా యోగ ,వ్యాయామం వంటివి చేస్తూ ఆహార నియమావళి పాటించాలని జిల్లా ప్రోగ్రామ్ అధికారి జగన్మోహన్రావు అన్నారుఅటవీశాఖ ఉద్యోగులకు నిర్వహించిన వైద్య శిబిరాన్ని మంగళవారం పర్యవేక్షణ చేశారు. జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి సూచనలు మేరకు అటవీశాఖ కార్యాలయంలో వైద్య శిభిరం ఏర్పాటు చేసారు. శిబిరంలో యుపిహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ రవిచంద్ర సిబ్బందికి ఆరోగ్య తనిఖీలు చేపట్టారు. రక్తపోటు,మధుమేహం,హీమోగ్లోబిన్ పరీక్షలు జరిపారు. జనరల్ హెల్త్ చెకప్స్ లో బాగంగా వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం ఆయన పలు ఆరోగ్య అంశాలపై అక్కడ వారికి అవగాహన కల్పించాలన్నారు. వ్యాదులు,దీర్ఘకాలిక రుగ్మతలకు గురికాకుండా మెరుగైన ఆరోగ్యానికి అవసరమైన జీవనశైలి,ఆహారపు అలవాట్లు,కాలానుగుణ వ్యాదులు,ముందస్తు జాగ్రత్తలు పై వివరించారు. వేసవిలో డీ హైడ్రేషన్ కు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై అవగాహన కల్పించారు. అలాగే ఆరోగ్యం విషయంలో వారు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రవిచంద్ర, అటవీ శాఖ ఏఓ పి.సాయిబాబు,హెల్త్ సూపర్వైజర్ పుష్ప,ఎపెడిమిక్ ఈఓ సత్తిబాబు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో రెండు వేల ఎకరాల్లో నిమ్మగడ్డి పంట సాగుకు అనుకూలం

## -4,240 హెక్టర్లలో అంతర్ పంటల సాగుకు ప్రణాళికలు- రాష్ట్ర ముఖ్యమంత్రికి వివరించిన జిల్లా కలెక్టర్



**పార్వతీపురం,మార్చి25, మేజర్ న్యూస్ :**

పార్వతీపురం మన్యం జిల్లాలో రెండు వేల ఎకరాల్లో నిమ్మగడ్డి పంట సాగు చేసేందుకు అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ రాష్ట్ర ముఖ్యమంత్రికి వివరించారు.రెండు రోజుల జిల్లా కలెక్టర్ల సమావేశం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన అమరావతిలోని రాష్ట్రసచివాలయంలో మంగళవారం జరిగింది. తొలి రోజు జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ నిమ్మగడ్డి పంట సాగుకు జిల్లా అనుకూలంగా ఉంటుందని తెలిపారు. ఈ ఏడాది వేయి ఎకరాల్లో లెమన్ గ్రాస్ సాగుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు చెప్పారు. వచ్చే ఏడాది నాటికి రెండు వేల ఎకరాల్లో సాగుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఒడిశా రాష్ట్రంలోని రైతులు వేల ఎకరాల్లో లెమన్ గ్రాస్ తో పాటు అంతర్ పంటలను సాగు చేస్తూ అధిక లాభాలను ఆర్జిస్తున్నారని, ఆ దిశగా జిల్లాలోని రైతులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. వేయి ఎకరాల్లో నిమ్మగడ్డితో పాటు 4,240 హెక్టర్లలో అంతర్ పంటలు ( ఇతర పంటలు,) సాగు చేసేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. నిమ్మగడ్డి, ఇతర పంటలను సాగుచేసేకునేలా ప్రోత్సహించేందుకు రైతులను ఎక్స్ పోజర్ విజిట్ కు తీసుకువెళ్లినట్లు కలెక్టర్ ముఖ్యమంత్రికి వివరించారు.ఈ సాగుతో రైతులకు అధిక ఆదాయం లభించనుందని వివరించారు. గిరిజన ప్రాంతాల్లో అనుకూలమైన ఇంటర్ క్రాప్స్ పై దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్బంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కలెక్టర్ కు సూచించారు.

# బొబ్బిలి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా అల్లు వెంకటరమణ.



**బొబ్బిలి, మార్చి 25: మేజర్ న్యూస్:**

బొబ్బిలి మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా మువ్వల వెంకట రమణ ను నియమించారు.ఈ మేరకు దిబ్బ గుడ్డి వలస గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏఐసీసీ పెద్దలు మరియు పిసిసి అధ్యక్షులు గౌరవనీయులు శ్రీమతి వైయస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు బొబ్బిలి మండల అధ్యక్షునిగా అల్లు వెంకటరమణ ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినారు. ఈ ఉత్తర్వులను జిల్లా అధ్యక్షులు మరిపి విద్యాసాగర్ మరియు బొబ్బిలి నియోజకవర్గం ఇంచార్జ్ మువ్వల శ్రీనివాసరావు చేతుల మీదుగా అందించడం జరిగింది.ఈ సందర్భంగా విద్యా సాగర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసేదా నికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దత్తి కృష్ణ, పాల గంగయ్య, పి. దాసు, చిన్నయ్య, మండపాక శ్రీనివాసరావు, రాయి రామారావు తదితరులు పాల్గొన్నారు.


# ధృవపత్రాల వినియోగంపై అవగాహన కల్పించండి0- డి ఆర్ ఒ కె.పద్మలత



**పాడేరు, ,మార్చి25, మేజర్ న్యూస్ :**

జిల్లాలో అత్యధిక శాతం గిరిజనులే ఉండడం, నిరక్షరాస్యులుగా ఉండడం వల్ల వారికి అవగాహన క్యాంపులు మరియు సమావేశాలు చేపట్టాలని పేర్కొన్నారు. మంగళవారం ఐ టి డి ఎ వీడియో కాన్ఫరెన్స్ సమావేశం మందిరం లో జిల్లా న్యాయ సేవల సంస్థ ఆధ్వర్యంలో జరిగిన నెల వారి అవగాహనా కార్యక్రమంలో డి ఆర్ ఒ కె.పద్మలత మాట్లాడుతూ ప్రజలకు సకాలంలో ధృవపత్రాలు జారీ చేయాలని, ధృవపత్రాల వినియోగం, ఉపయోగాలు, ధృవపత్రాలు పొందే విధానాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ముఖ్యంగా కుల, ఆదాయం, జనన, మరణ ధృవపత్రాల జారీలో నిర్లక్ష్యం, ఆలస్య0 లేకుండా నాణ్యవంతంగా సేవలు అందించాలని సూచించారు . అదేవిధంగా మ్యుటేషన్లను పరిశీలించి వెంట వెంటనే పరిష్కరించాలన్నారు. ధృవపత్రాల జారీ లో ఏ విధమైన వివాదాలు కోర్ట్ కేసులు రాకుండా జాగ్రత్తలు తిసుకోవాలని సూచించారు. సకాలంలో ధృవపత్రాల జారీకి అన్ని చర్యలు తీసుకోవాలని, ఒకటికి రెండు సార్లు పరిశీలించి ఫేక్ ధృవపత్రాలు జారీకాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మీ సేవ మరియు గ్రామా సచావాలయ పోర్టల్ నందు పెండింగ్ లో ఉన్న వివిధ దృవ పత్రాల గురుంచి చేర్చించారు. జనన, మరణ మరియు వివాహాల గురుంచి సంబంధిత అధికారులకు సకాలం లో సమాచారం ఇవ్వాలని సచివాలయం సిబ్బందికి ఆదేశించారు. పై దృవ పత్రాలు జారీ విషయం లో గ్రామ పంచాయితి సెక్రటరీలకు, డిజిటల్ అసిస్టెంట్ లకు మరియు గ్రామా రెవెన్యూ అధికారాలకు మార్గదర్శకాలతో సిర్క్యులర్ జారీ చేయాలనీ జిల్లా పంచాయతి, డివిజినల్ పంచాయతి మరియు డివిజినల్ అభివృద్ధి అధికారులను ఆదేశించారు. దృవ పత్రాలు ఎస్ ఎల్ ఎ పీరియడ్ దాటకుండా జారీ చేయాలనీ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిపిఓ లవ రాజు, డివిజినల్ పిఒ పిఎస్ కుమార్, డివిజినల్ అభివృద్ధి అధికారి తేజ రతన్, ఇన్ చార్జ్ సబ్ రిజిస్టర్ కె.రమేష్, కలెక్టరేట్ పర్యవేక్షకులు నాగరాజు, పాడేరు డివిజన్ లోని 11 మండలాల ఎంపిడిఓలు, తహసిల్దార్లుతదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి పన్ను బకాయిదారులకు 50 శాతం రాయితీ



**ఆముదాలవలస, మార్చి 25, మేజర్ న్యూస్**

పుర పాలక సంఘాలు, నగర పాలక సంస్థల్లో ఇంటి పన్ను, ఖాళీ స్థలాల పై పన్నులు సకాలంలో ఆర్థిక సంవత్సరము వరకు ఉన్న బకాయిలను ఒకేసారి ఏక మొత్తంలో చెల్లించి మిగతా 50 శాతం వడ్డీ రాయితీపై ఈ నెలాఖరులోపు పొందవచ్చునని మున్సిపల్ ఆర్ ఐ తమ్మినేని గోవిందరావు తెలిపారు. పురపాలక సంఘంలో ఉన్న ప్రజలందరూ ప్రభుత్వం కల్పించిన ఈ సదావకాశాన్ని ప్రజలు వినియోగించుకొని మీ యొక్క ఆస్తి మరియు ఖాళీ జాగా పన్నులు బకాయిలు 50 శాతం వడ్డీతో ఒకేసారి ఈ నెలాఖరులోపు చెల్లించి పురపాలక సంఘ అభివృద్ధికి సహకరించాలని కోరారు.